క్లుప్తంగా

కిడ్నీ రోగికి పింఛన్ అందజేత


బాధితుడికి పింఛన్ అందిస్తున్న దృశ్యం

మొగల్తూరు: పేరుపాలెం సౌత్ ముచ్చర్ల వారి మెరకకు చెందిన ముచ్చర్ల మురళీ మోహన్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. అయితే మోహన్ పరిస్థితిని గమనించిన స్థానిక వైఎస్సార్‌సీపీ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు దృష్టికి తీసుకెళ్లి రూ.10 వేల పింఛన్ మంజూరుకు కృషి చేశారు. నూతన పింఛన్ మంజూరు కావడంతో బుధవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కర్రి ఏసుబాబు బాధితుడికి పింఛన్ అందించారు. కార్యక్రమంలో పోతుల రమేష్, ముచ్చర్ల వెంకటరత్నం నాయుడు, పత్తి రాంబాబు,కారుమంచి గోపాల్, లక్కవరపు ప్రేమకుమార్ పాల్గొన్నారు.

పెద్దిరాజుకు ఎమ్మెల్సీ కవురు పరామర్శ


గుంటూరి పెద్దిరాజును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పోడూరు: పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు బావ కుచ్చర్లపాటి సత్యనారాయణరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ బుధవారం పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు పెద్దిరాజును, సత్యనారాయణరాజు కుటుంబసభ్యులను పరామర్శించారు. సత్యనారాయణరాజు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్ వెంట వైఎస్సార్ సీపీ మండల ఇంఛార్జి కలిదిండి గణపతిరాజు, వీరవల్లి దుర్గారావు తదితరులున్నారు.

ఘనంగా పింగళి వెంకన్న జయంతి


చింతలగరువులో పింగళి వెంకయ్య జయంతి నిర్వహిస్తున్న దృశ్యం


పోడూరు: దేశానికి ఎన్నో సేవలందించిన మహనీయుడు పింగళి వెంకయ్య అని వద్దిపర్రు శివారు చింతలగరువు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొల్లాబత్తుల సూర్యకుమార్ అన్నారు. పాఠశాలలో బుధవారం పింగళి వెంకయ్య 146వ జయంతిని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం సూర్యకుమార్‌తో పాటు విద్యార్థులు పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఆచంట శివారు పోర ప్రాథమిక పాఠశాలలో బుధవారం పింగళి వెంకయ్య జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సీహెచ్.విజయవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమవరం వెళ్లి పింఛన్ అందజేత


సత్తెమ్మకు పింఛను ఇస్తున్న వలంటీర్

పోడూరు: ఆచంట మండలం పెదమల్లం గ్రామానికి చెందిన ఉందుర్తి సత్తెమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమె ప్రస్తుతం భీమవరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు పింఛను ఇవ్వాల్సిన గ్రామ వలంటీరు మాతా మౌనిక సత్తెమ్మ గురించి వాకబు చేసి దాదాపు 40 కిలోమీటర్ల దూరం సొంత ఖర్చులతో ప్రయాణించి ఆసుపత్రిలో ఉన్న సత్తెమ్మకు వృద్ధాప్య పింఛను అందజేసింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయానికి అనుగుణంగా వలంటీరు మౌనిక అంకితభావంతో సేవలించారంటూ రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారాం, పెదమల్లం సర్పంచ్ దిరిశాల విజయలక్ష్మి తదితరులు వలంటీరు మౌనికను అభినందించారు.

పాము సంచారంతో భయాందోళన



భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక నర్సయ్య అగ్రహారం కేబిన్ రోడ్డులోని నివాస ప్రాంతంలో గత మూడు రోజులగా 10 అడుగులు పాము సంచరిస్తోందని, ఇళ్లలోకి కూడా వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాము సంచరించడంతో పిల్లలు బయటకు పంపేందుకు భయంగా ఉందని మహిళలు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పామును పట్టుకోవాలని వారు కోరుతున్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణతో రక్తహీనతకు చెక్

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


నరసాపురంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ ముదునూరి


కొత్తపేటలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

నరసాపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందించే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌తో రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నరసాపురం మండల పరిషత్ కార్యాలయంలో పురపాలక సంఘం పరిధిలోని బాలింతలు, గర్భిణులకు బుధవారం సంపూర్ణ ఆరోగ్య పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ రూ.1500 నుంచి రూ.1700 విలువైన పది రకాల వస్తువులు ఉన్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 2183 మంది లబ్ధిదారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఎన్వీ శివప్రసాద్‌యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, మార్కెట్ యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నాగిని, సీడీపీఓ డి.ఊర్మిళ, సూపర్‌వైజర్‌లు ఎస్.పద్మావతి, పి.విజయకుమారి పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ కై లా సుబ్బారావు సూచించారు. బుధవారం స్థానిక గొల్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్ మంగాయమ్మ పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: గర్భిణులు బాలింతలలో రక్తహీనత తగ్గించేందుకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఎంతగానో దోహదపడుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. బుధవారం మార్టేరు గౌరీ శంకర దేవాంగుల కల్యాణ మండపంలో మండలస్థాయి సంపూర్ణ పోషణ లబ్ధిదారులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరీ సుభాషిణి మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే పిల్లలు ఆరోగ్య విషయంలో రక్తహీనత తగ్గించేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మార్టేరు సర్పంచ్ మట్టా కుమారి, నెగ్గిపూడి సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి, వెలగలేరు సర్పంచ్ మధువాణి, ఎంపీటీసీ సభ్యులు, సీడీపీఓ విజయ, అడిషనల్ ఏసీడీఓ కృష్ణకుమారి పాల్గొన్నారు.


గొల్లగూడెంలో పౌష్టికాహార కిట్లును అందిస్తున్న వైస్ ఎంపీపీ సుబ్బారావు


మార్టేరులో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లను అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు సుభాషిణి


కొడమంచిలిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొడమంచిలిలో..

పోడూరు: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారాం పిలుపునిచ్చారు. కొడమంచిలి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై 30 లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందించారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు యెల్లమెల్లి బేబీ రాజేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు పోలిశెట్టి దుర్గాభవాని, సల్లపూడి సుజాత, కోట రజిని, నక్కా కుమారి పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ వేంద్రవారివీధిలోని సబ్‌సెంటర్‌లో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా శ్యామలసోని మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్‌వీఎస్ఎస్‌కెవిఎస్ రామలింగేశ్వరరావు, ఏఎన్ఎం వాసవి, డబ్ల్యూపీఎస్ బి.కుసుమ, పి.సరస్వతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

యలమంచిలిలో..

పౌష్టికాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేసే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం యలమంచిలిలో ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ, సర్పంచ్‌ల ఛాంబర్ మండల అధ్యక్షుడు వల్లభసాయి వెంకట నరసింహారావు, సర్పంచ్‌లు గటిగంటి మహేష్, కవురు గోపి వైఎస్సార్ సీపీ నాయకులు బోనం బులివెంకన్న, చివటపు నాగేశ్వరరావు, గుర్రాల వెంకట్రావు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం సీఎం జగన్ కృషి

పాలకొల్లు అర్బన్: ఆరోగ్య వంతమైన సమాజం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు మండలం కొత్తపేట బీసీ కమ్యూనిటీ హాలులో పాలకొల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా ఇంటికే రేషన్ కిట్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో కూడా పేదల సంక్షేమం కోసం నవరత్నాలు అమలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులకు అజెండా లేదన్నారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేయకుండా కేవలం వారి సంక్షేమం కోసం పనిచేస్తారని, అలాంటి నాయకుల మాటలు నమ్మవద్దని శ్రీనివాస్ కోరారు. సీడీపీవో సీహెచ్ ఇందిర మాట్లాడుతూ పాలకొల్లు పట్టణం, పాలకొల్లు మండలం, పోడూరు, యలమంచిలి మండలాలు కలిపి కొత్తగా పాలకొల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏర్పడిందన్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో గర్భిణులు, బాలింతలు వైఎస్సార్ పోషణలో భాగంగా పౌష్టికాహారాన్ని ఇంటికి అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, సర్పంచ్‌లు కవురు భారతి, రాపాక నగేష్ కరుణాకర్, యాండ్ర లక్ష్మీకుమారి, ఎంపీటీసీ సభ్యులు పెదపాటి వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ పార్శి వెంటరత్నం, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ నాయకులు కవురు భాస్కరబాబు, దాసరి లాజరు, కవురు గాంధీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మల్లేశ్వరి, సత్యవేణి, మంగ పాల్గొన్నారు.

యానిమేటర్ల సమస్యలను పరిష్కరించాలి

పెనుమంట్ర: యానిమేటర్ల వర్క్ చేసుకునేందుకు నాణ్యమైన 5జీ కలిగిన మొబైల్స్‌ను ప్రభుత్వమే అందించాలని వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అజయకుమారి డిమాండ్ చేసారు. బుధవారం వెలుగు ఉద్యోగుల సంఘం, వీఓఏల హక్కుల కోసం జీపుజాతాలో ఆచంట, పెనుగొండ మండలాలు రెండవ రోజు మార్టేరు చేరుకుంది. అనంతరం రోటరీ క్లబ్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అజయ్‌కుమారి మాట్లాడుతూ వీఓఏల మెర్జింగ్ ఆపాలని, గ్రూపులను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మలాదేవి, ఆచంట అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నాగమణి, సీహెచ్ నరసమ్మ, పెనుగొండ అధ్యక్ష, కార్యదర్శులు వి.లక్ష్మి, సీహెచ్ అనురాధ, ఎం.లక్ష్మి, శేషారత్నం, రేవతి, సురేఖ, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా సీసీ రహదారి పనులు


పోడూరులో సీసీ రహదారి పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు

పోడూరు: పోడూరు పెదపేటలో సీసీ రహదారి నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు బుధవారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు కృషితో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 'గడపగడపకు మన ప్రభుత్వం' నిధులు రూ.40లక్షలు మంజూరయ్యాయన్నారు. గ్రామంలోని పెదపేట, వెలగలమ్మచెర్వు గట్టు, కొత్తపేట ప్రాంతాల్లోని కాలనీల్లో చాలాకాలంగా మట్టిరోడ్లతో స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ప్రస్తుతం తమ హయంలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు సహకారంతో ఆయా కాలనీల్లో రోడ్లన్నీ సీసీ రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సర్పంచ్ సువర్ణరాజుతో పాటు పంచాయతీరాజ్ ఏఈ పి.ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి పి.రవి పనులను పరిశీలించారు.

దేశం పట్ల బాధ్యతగా నడుచుకోవాలి


వైఎన్ కళాశాల సెమినార్‌లో మాట్లాడుతున్న మేజర్ జనరల్ బి వెంకటరావు

నరసాపురం రూరల్: దేశాన్ని గౌరవించడం, దేశంపట్ల బాధ్యతలు నిర్వర్తించడం ప్రతీఒక్కరూ విద్యార్థి దశనుండే అలవర్చుకోవాలని విశిష్ట సేవామెడల్ గ్రహీత, పరం వశిష్ట సేవా మెడల్ గ్రహీత మేజర్ జనరల్ బి వెంకటరావు అన్నారు. బుధవారం నరసాపురం వైఎన్ కళాశాల ప్రాంగణంలో జరిగిన యూత్ ఫర్ నేషన్ సెమినార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జాతీయ భద్రత అంటే సరిహద్దులను రక్షించడం మాత్రమే కాదు, అంతర్గత భద్రత కు భంగం వాటిల్లకుండా చూసుకోవడమన్నారు. కార్యక్రమంలో రీసెర్చ్ అండ్ అకాడమిక్ అడ్వైజర్ ఆర్‌వి సుబ్బారావు, ఎంబీవీ విభాగాదిపతి పార్థసారధి, సాయిబాబా, డీన్ గంధం శ్రీరామకృష్ణ, చినమిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో 70,884 పత్రాలు జారీ


మొగల్తూరులో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్రంలో నరసాపురం నియోజకవర్గం రెండో స్థానంలో నిలిచిందని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆధునికీకరించిన సమావేశ మందిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో నియోజకవర్గంలో 72,833 కుటుంబాలు ఉంటే సుమారు 70,884 మందికి ధ్రువీకరణ పత్రాలు జారీ చేశామన్నారు. ధ్రువీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరిగే పనిలేకుండా ప్రజలకు అవసరమైన పత్రాలను ఎటువంటి రుసుము తీసుకోకుండా అందించామని వివరించారు. వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులకు అవసరమయ్యే కుల, ఆదాయ, జనన, మరణ వివరాలు నమోదు చేసుకుని జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు కృషి చేశారన్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సర్వేలో 97 శాతం సర్వీసులను అందించి రాష్ట్రంలో రెండోస్థానంలో నిలవడం చాలా గర్వంగా ఉందన్నారు. సమావేశంలో సర్పంచ్ పడవల మేరీ, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కై లా సుబ్బారావు, ఉప సర్పంచ్ బోణం నర్సింహారావు నాయకులు కర్రి ఏసుబాబు, అందే భుజంగరావు, పడవల సత్యనారాయణ, గుబ్బల నారాయణ మూర్తి, పాలా రాంబాబు, తన్నీడి గిరి, రేవు రాంబాబు, మోకా శ్రీను, పడవల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ రహదారులకు అధిక ప్రాధాన్యం

నరసాపురం రూరల్: నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఆర్‌అండ్‌బీ రహదారులకు నియోజకవర్గంలో రూ.70 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో నూతన రహదారుల నిర్మాణం, మంజూరైన పనులను వేంగంగా పూర్తిచేయడం, టెండరు పక్రియ తదితర అంశాలపై సమీక్ష చేశారు. చినమైనవానిలంక వంతెన, రోడ్ల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని ఆయన అన్నారు. రూ.8 కోట్లతో లక్ష్మణేశ్వరం నుంచి కరింశెట్టివారిపాలెం రోడ్డు, రూ.20 కోట్లతో లక్ష్మణేశ్వరం, పీఎంలంక రహదారి. రూ.28 కోట్లతో మొగల్తూరు మండలం ముత్యాలపల్లి నుండీ మోళ్లపర్రు రహదారి, రూ.9 కోట్లతో కొత్తోట నుంచి కోమటితిప్ప, జిల్లేడు తిప్ప నుంచి జగన్నాథపురం వరకూ రహదారి పనులకు టెండర్లు పిలిచి పూర్తి చేయనున్నామని ఆయన అన్నారు. సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ (ఇన్‌చార్జి) లోకేశ్వరరావు, డీఈ కిరణ్, ఏఈ నిక్కీక్రిజ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆహారం పంపిణీ


ఏనుగువానిలంకలో వరద బాధితులకు ఆహారం అందిస్తున్న నల్లి రాజేష్

యలమంచిలి: ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలోనే అసలైన ఆనందం ఉందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ అన్నారు. ఇటీవల వచ్చిన వరదలకు ముంపునకు గురైన ఏనుగువానిలంక ఇందిరమ్మ కాలనీ వాసులను బుధవారం ఆయన పరామర్శించి తన వంతు సహాయంగా బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గుండే నగేష్‌బాబు, మోకా నరసింహారావు, నల్లి సంజీవరావు, తండా ఇస్సాకు, గాది రవి, బత్తుల కృష్ణ, బండారు బాల సుందరం, చిగిలే సంపూర్ణబాబు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


కొడమంచిలి గ్రామంలో ప్రజలకు డస్ట్‌బిన్‌లను అందజేస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పోడూరు: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు పిలుపునిచ్చారు. ఆచంట మండలం కొడమంచిలి రైతు కమ్యూనిటీ హాలులో బుధవారం ×జగనన్న స్వచ్ఛ సంకల్పం× కార్యక్రమం మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు తడి, పొడి డస్ట్‌బిన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీగ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న స్వచ్ఛ సంకల్పం' కార్యక్రమానికి శ్రీకారం చుటారన్నారు. పంచాయతీ ద్వారా పంపిణీ చేసిన తడి, పొడి డస్ట్‌బిన్‌లను గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్లలోని చెత్త, వ్యర్థాలను రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లోనూ, కాల్వల్లోనూ వేయకుండా డస్ట్‌బిన్‌లలో వేయాలని సూచించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జక్కంశెట్టి చంటి, ఎంపీటీసీ సభ్యుడు యెల్లమెల్లి బేబీ రాజేష్, సొసైటీ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ బాలనాగు నరేష్, రైతు సంఘం అధ్యక్షులు మన్నె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలు విస్తృతం

మొగల్తూరు: లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతపరుస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు తెలిపారు. బుధవారం స్థానిక జీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన లయన్స్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా గుబ్బల నాగరాజు, కార్యదర్శిగా కె.నాగేశ్వరరావు, కోశాధాకారిగా ఉద్దగిరి వెంకన్నలను నియమించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సెకండ్ వైస్ చైర్మన్ ఎస్‌వీవీఎస్ పాపారావు నాయుడు, రీజనల్ చైర్ పర్సన్ కేవీ ఫణీంద్రుడు, జోనల్ చైర్ పర్సన్ కె.రోజా రమణి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

పోడూరు: మణిపూర్‌లో క్రైస్తవులు, సామాన్య ప్రజలపై అరాచకాలకు పాల్పడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలని మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్(యూపీఏ) అధ్యక్షులు రెవ.జీఎస్.కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బుధవారం పోడూరు సంతమార్కెట్ నుంచి కవిటం సెంటర్ వరకు యూపీఏ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కవిటం సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి ప్రార్థనలు చేశారు. అనంతరం యూపీఏ నాయకులు, సభ్యులంతా పోడూరు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆర్ఐ కె.రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీడీవీ ప్రసాద్, ఎస్.యేసేపురాజు, వై.కిషన్‌కుమార్, బి.ప్రకాష్‌రాజ్, ఎన్.రాజబాబు పాల్గొన్నారు.

మణిపూర్ మారణకాండను ఖండించాలి

పాలకొల్లు అర్బన్: మణిపూర్‌లో జరిగిన దారుణ మారణకాండను మానవతావాదులంతా ముక్తకంఠంతో ఖండించాలని ఐక్య క్రిస్టియన్ సంఘాలు, ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులు కోరారు. పాలకొల్లు ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఐక్య క్రిస్టియన్, ముస్లీం మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు పాలకొల్లు మండలం పూలపల్లి అంబేడ్కర్ సెంటర్ నుంచి నిర్వహించనున్న నిరసన ర్యాలీలో అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సనమండ ఎబినేజరు, పొలమూరి శామ్యూల్, ఐ.సెయింట్‌పాల్, జాన్‌మోషే, రాపాక రత్నంరాజు, ముస్లిం పెద్దలు మహ్మద్‌జానీ, షేక్ బాబాజీ, మహ్మద్ జానీ, పొనుకుమట్ల వీరాస్వామి, తండా ఇస్సాక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ చుక్కా అప్పారావు మృతి


అప్పారావు (ఫైల్)

పెనుమంట్ర: సత్యవరం గ్రామ సర్పంచ్ చుక్కా అప్పారావు(60) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ఆయన మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అనుచరునిగా తెలుగుదేశం పార్టీలో చేరి గ్రామసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఆయన పెనుగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పని చేశారు. ఇటీవల గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభకు ఆయన అధ్యక్షత వహించి మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో కలిసి గ్రామంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

సమాజాభివృద్ధిలో ఇంజినీర్లది కీలకపాత్ర

సాక్షి, భీమవరం: సమాజాభివృద్ధిలో సివిల్ ఇంజినీర్లు కీలకపాత్ర పోషిస్తారని ట్రాన్స్‌హైట్ కన్సల్టెంట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీర బిరాదార్ అన్నారు. స్థానిక శ్రీవిష్ణు ఇంజినీరింగ్ మహిళా కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం యనమదుర్రు క్యాంపస్‌లో నిర్వహించిన జాతీయ కాంక్రీట్ కానో పోటీ (ఏసీసీసీ)లను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. పెరుగుతోన్న జనాభాకు మౌలిక అవసరాలను పరిష్కరించడంలో సివిల్ ఇంజినీర్లు ప్రముఖపాత్ర పోషిస్తారన్నారు. సివిల్ ఇంజినీరింగ్‌లో స్త్రీ, పురుషులకు సమానవకాశాలున్నప్పటికీ రాబోయే రోజుల్లో స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ సంస్థలు మహిళా సివిల్ ఇంజినీర్లను మరింత ప్రోత్సహించే అవకాశముందని బిరాదార్ స్పష్టం చేశారు.ఈ పోటీల్లో విజేతలైన విష్ణు కళాశాల విద్యార్థులకు రూ.40 వేలు నమూనా చెక్కును బహుమతిగా అందించారు. కార్యక్రమంలో శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ ఆర్ రవిచంద్రన్, కన్వీనర్ పి.గిరీష్ కుమార్, ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.